www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NNTV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక :328 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 15 ఆదివారం, ఫిబ్రవరి 2026 | పేజీలు : 4+ | ₹3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 328 | Rangareddy | Editor : Yela.Purushotham | 15 Sunday, February 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టిన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వెంకటాపురం







**వలిగొండ ఫిబ్రవరి14( నగర నిజం)**జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం లో తేది: 14.02.2026 శనివారం నుండి 15.02.2026 వరకు నిర్వహించబడుతున్న శ్రీ పార్వతీ సమేత పంచముఖ రామలింగేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ రోజు సాయంత్రం 4:30 గంటలకు ఆలయ ప్రాంగణంలోగణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యము, అఖండ దీపారాధన, దీక్షాధారణ, మండపారాధన, అగ్ని ప్రతిష్టాపన, భేరి పూజ, ధ్వజారోహణం కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా, ఈ పవిత్ర కార్యక్రమాలలో దేవస్థానం అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి కృషి చేసిన మొద్దు లచ్చి రెడ్డికి ఘన సన్మానం

- సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేజ్-1

### సంక్షేమ సంఘం కృతజ్ఞతలు

**ఎల్బీనగర్, ఫిబ్రవరి 14 (నగర నిజం)** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేజ్-1 సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డికి ఘన సన్మానం నిర్వహించారు. కార్పొరేటర్‌గా ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసి కాలనీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసినందుకు కాలనీ వాసుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, పదవీకాలం మొత్తం కాలనీలో ఎదురైన సమస్యలపై స్పందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందుకు మొద్దు లచ్చి రెడ్డిని అభినందించారు. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి చీమర్ల కాలనీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి వెంకటరామిరెడ్డి, సలహాదారు గంజీ కుమార స్వామి,



కోషాధికారి జి. రాజేశ్వర్, ఉపాధ్యక్షులు బొద్ర మోని ఆంజనేయులు, సహాయ కార్యదర్శి ఎ. రజనీ సింగ్, సీనియర్ సిటిజన్ సభ్యులు సి. మాధవ రెడ్డి, ఎమరాజ్ సింగ్, సహాయ కార్యదర్శి పి. రాజేందర్ రెడ్డి, ప్రచారం కార్యదర్శి ఇట్టం వెంకట్ రెడ్డి, ఈసీ సభ్యులు రాజ మహేందర్ రెడ్డి, తిప్పర్తి అంజల్ రెడ్డి, రంగినేని శ్యాంసుందర్ రావు, కాలనీ సభ్యులు జగన్నాథం, సీనియర్ సిటిజన్ సభ్యులు టి. జగన్ మోహన్, కాలనీ ఆక్టివ్ మెంబర్ కే. నరసింహ్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే యువజన విభాగం ప్రతినిధులు ఎం. భరత్ ద్వాజ్, అశోక్ కుమార్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, హాని సిద్ధు, అనురాగ్, అనీల్, అరవింద్, ఆదిత్య యువరాజ్ పాల్గొన్నారు. కాలనీ ఆక్టివ్ మెంబర్ మరియు బీజేపీ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు కిషోర్ కుమార్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, ఎస్సీ మోర్చా సెక్రటరీ దుర్గాప్రసాద్ సహా పలువురు నాయకులు కార్యక్రమానికి హాజరయ్యారు.





# బండి సంజయ్ కేంద్ర మంత్రో లేక కరీంనగర్ కార్పొరేషన్ మంత్రో అర్థం కావడం లేదు

- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

**హైద్రాబాద్ ఫిబ్రవరి 14 (నగర నిజంన్యూస్)** కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లో విన్యాసాలు చేస్తున్నాడు..ఆయన కేంద్ర మంత్రో లేక కరీంనగర్ కార్పొరేషన్ మంత్రో అర్థం కావడం లేదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు.కరీంనగర్ కు తాను చేసిన అభివృద్ధి ఏమిటో ఒక్క మాట చెప్పకుండా మతాన్ని రెచ్చి గొట్టి ఓట్లు సంపాదించాడు..బండి సంజయ్ అన్ని ప్రగల్భాలు పలికినా , ఇంత రెచ్చగొట్టినా ఒక్కటి ప్రజలు బీజేపీ కి మ్యాజిక్ ఫిగర్ ఇవ్వలేదు.. బీజేపీకి స్పష్టమైన తీర్పు రాలేదు.. సింగిల్ లార్జెస్ట్ పార్టీ గా మాత్రమే ఉంది.. రాజకీయాల్లో ఎన్నికల సమయంలో పొత్తులు, ఫలితాల తర్వాత పొత్తులు సహజం.. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పొత్తులు ఉంటాయి.. కరీంనగర్ లో కాంగ్రెస్, ఎంఐఎం కలిసి కుట్ర చేస్తున్నాయని బండి సంజయ్ తెగ గింజుకుంటున్నాడు.. ఎంఐఎం తో మేం ఎలాంటి పొత్తు పెట్టుకోలేదు.. పెట్టుకోబోం కూడా మాకు కేవలం మజ్లిస్ తో అవగాహన మాత్రమే ఉంటుంది.. ఎంఐఎం పోటీ చేసిన స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఉన్నారు.. పోరాడి ఓడిపోయారు.. కాంగ్రెస్, ఎంఐఎం కి ,ఇండిపెండెంట్లకి ఓట్లు వేసిన వాళ్లు కూడా కరీంనగర్ ప్రజలే.. ఇన్ని కబుర్లు చెపుతున్న నువ్వు ఇండిపెండెంట్లను ఎందుకు నీ పార్టీలో చేర్చుకున్నావు..? రాత్రి ఇంటికి పిలిచి ఎందుకు కండువాలు కప్పావు..? ప్రజలు ఇచ్చిన తీర్పు అనుగుణంగానే పార్టీల కార్యాచరణ ఉంటుంది.. బీజేపీకి మేయర్ పదవి రాకపోతే ఒక్కొక్కరిని రోడ్లపైని ఉరికిస్తామని బండి సంజయ్ అంటున్నాడు..బండి సంజయ్.. నువ్వు కేంద్ర మంత్రివేనా..? అందులోనూ హోం శాఖ సహాయ మంత్రి వి నువ్వు.. స్వయంగా మంత్రి గా



ఉంటు శాంతిభద్రతలకు భంగం కల్గించేలా మాట్లాడుతున్నావు. బండి సంజయ్ ఎన్ని పెదబొబ్బలు పెట్టినా పట్టించుకునే వాడెవ్వడు లేడు.. నీ ఉడత వూపులకు భయపడేవాళ్లు ఎవరూ లేరు మీరెంత నీచరాజకీయాలు చేసినా తెలంగాణ బీజేపీకి స్థానం లేదు.. ఇది మరోసారి నిరూపితమైంది.. 42 మున్సిపాలిటీల్లో మీకు వచ్చింది గుండు సున్న.. సొంతంగా ఒక్క మున్సిపాలిటీ కూడా గెలవలేదు...8 మంది ఎంపిలు, 8 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నా మీకు ఒక్క మున్సిపాలిటీ కూడా దక్కలేదు.. బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్, నిజామాబాద్ లో ఎందుకు ప్రచారం చేయలేదు..?

సిరిసిల్ల లో ప్రచారం చేసిన కేటీఆర్ కరీంనగర్ లో ఎందుకు ప్రచారం చేయలేదు..? బీఆర్ఎస్, బీజేపీ క్లోన్ లా కలిసిపోయారు.. ఉత్తర తెలంగాణలో బలంగా ఉన్నామని చెప్పుకున్న బీజేపీ ఎందుకు ఓడిపోయింది.. బీఆర్ఎస్ సహకారం తీసుకున్నా బీజేపీకి సీట్లు రాలేదు..బండి సంజయ్ సైకో జోకర్ గా మారాడు.. కాంగ్రెస్ కు, బీఆర్ఎస్ కు అంటకట్టడం దారుణం.. మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ కు బాగా సీట్లు వచ్చాయని కేటీఆర్చెప్పుకుంటున్నాడు..కిందపడి కూడా పైచేయి నాదే అని కేటీఆర్ కథలు పడుతున్నాడు..మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు గుండు సున్నా.. 118 మున్సిపాలిటీల్లో 14 వస్తే బీఆర్ఎస్ గెలిచినట్లు అవుతుందా..? ఎక్స్ అఫిషియో సభ్యుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలా వ్యవహారించిందో అందరికి తెలుసు.. జైలుకు పోవాలని కేటీఆర్ఉబలాట పడుతున్నాడు.. ప్రజలు కాంగ్రెస్ పార్టీని మరో సారి ఆశ్వీరధించారు.. మాకు 40 శాతానికి పైగా ఓట్లు వచ్చాయి.. పాడి ఆవులా కాంగ్రెస్ కనిపించడం వల్లనే ప్రజలు మాకు ఓట్లు వేస్తున్నారు..నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అరగుండు మీద ప్రజలు కొబ్బరికాయ కొట్టారు.. అర్వింద్ మాట్లాడే భాష మాకు కూడా వచ్చు.. బీఆర్ఎస్ గుమస్తా పత్రిక నమస్తే తెలంగాణలో రాతలను చూస్తే జాలేస్తుంది.. మరీ బానిసలా మారింది..మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది.. ఈ విషయం తెలంగాణ ప్రజలందరికి తెలుసు దాదాపు 90 మున్సిపాలిటీలు మా ఖాతాలో పడబోతున్నాయి.. ప్రజా తీర్పు ను వక్రీకరించి గుమస్తా తెలంగాణలో రాసుకుని ఆనందిస్తున్నారు.. పుర ఫలితాల్లో కాంగ్రెస్ కు ఎదురుదెబ్బ.. 66 మున్సిపాలిటీలు మాత్రమే వచ్చాయని రాసుకొచ్చారు.. కాంగ్రెస్ కర్రు కాల్చి వాత పెట్టారట.. ఆరాచ కాలకు ఎదురొడ్డి బీఆర్ఎస్ పోరాటం చేసిందట ..కొంచమైన సిగ్గుండాలి ఇలాంటి రాతలు రాయడానికి.. ప్రజాతీర్పును కూడా వక్రీకరించి రాస్తారా..? మీ పేపర్ లో మీకు మీరు తొడలు కొట్టుకుని, జబ్బులు చర్చుకుని ఆనందిస్తున్నారు.. పత్రికఅనిచెప్పుకున్నప్పుడు కనీస విలువలైనా పాటించాలి కదా..?అని అన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీ లో కాంగ్రెస్ తరపున గెలిచిన మాదిగ కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న కోరిపల్లి శ్రీనివాస్



**ఖమ్మం: (నగర నిజం బ్యూరో )ఫిబ్రవరి 14** ,ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లో కొత్తగా ఏర్పడ్డ ఏదులాపురం మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఎక్కువ వార్డులను గెలుసుకున్న మాదిగ కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళితరత్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులుఖమ్మం టీఎంహెచ్డీ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న కొరిపల్లి శ్రీనివాస్ఏదులా పురం మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన మాదిగ కౌన్సిలర్లకు శుభాకాంక్షలు కొత్తగా ఏర్పడినటువంటి ఏదులాపురం మున్సిపాలిటీ కి చైర్ పర్సన్ గా మాదిగలకు అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి గౌరవ పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నా.డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు

పాలేరు నియోజకవర్గంలో అత్యధిక శాతం ఓటు కలిగిన జనాభా మాదిగల శాతం ఎక్కువగా కాబట్టి తక్షణమే ఈనెల 16వ తారీఖున ఎన్నిక చేసే కార్యక్రమంలో చైర్పర్సన్ ను మాదిగలకు కేటాయించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ మరియు ఖమ్మం జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేస్తున్న విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న బొడ్డు గురువయ్య దుంపటి బాబురావు పిల్లిగుండ్ల ముత్తయ్య బొడ్డు వెంకయ్య బాబు జంగం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అబద్దాలకు అసలైన సమాధానం

- ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ విజయం సాధించడం హర్షణీయం
- బీఆర్ఎస్ పార్టీకి విజయం అందించిన మున్సిపల్ ప్రజలకు కృతజ్ఞతలు
- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 ( నగరనిజం ) :** ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అబద్ధాలకు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు అసలైన సమాధానం చెప్పారని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించిన అనంతరం ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ... రెండేళ్లుగా రెండు రూపాయలు కూడా తేలేని ఎమ్మెల్యే రెండు వందల కోట్లు మున్సిపల్ అభివృద్ధికి తెచ్చానని పదేపదే చెప్పడం, ఆర్భాటపు ప్రచారం చేయడం ప్రజలకు నచ్చలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎమ్మెల్యేగా తీసుకువచ్చిన నిధులతో కూడా పనులు చేయకుండా రెండేళ్లుగా పెండింగులో పెట్టిన ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నికల ముందు హడావుడి చేసి బోర్లా పడ్డారని ఆయన విమర్శించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ఆక్టోపస్ వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులకు 60 కోట్లు, చెరువు కట్ట సుందరీకరణ పనులకు 18.90 కోట్లు, వంద పడకల ఆసుపత్రికి 37.50 కోట్లు, మినీ స్టేడియం నిర్మాణానికి 2.50 కోట్లు, బైపాస్ రోడ్డు నిర్మాణానికి 3.60 కోట్లు, కాలనీలు, బస్తీలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి 20 కోట్లు, చేపల అభివృద్ధి భవనానికి రెండు కోట్లు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి 4.50 కోట్లు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణానికి 1.50 కోట్లు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మంజూరు చేయించారని ఆయన వివరించారు. మంచిరెడ్డి హయాంలో నిర్మించిన తహసీల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే చెప్పుకున్న గొప్పలు ప్రజలకు రుచించలేదని అన్నారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, పూల మార్కెట్ వినియోగంలోకి తేవడానికి కూడా ఆలోచన లేదని, వీళ్లు నిధులు తెస్తామంటే నమ్మడానికి ప్రజలు అమాయకులు కాదని ఆయన చెప్పారు. ఇప్పటికైనా నిజాలు మాట్లాడడం, నిజాయితీగా పని చేయడం కాంగ్రెస్ నాయకులు అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. నిజాయితీగా ప్రజల కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీకి ఇంతటి గొప్ప విజయం అందించిన మున్సిపల్ ప్రజలకు, కష్టపడిన కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## 10వేల కండోమ్స్ 3 రోజుల్లో ఖతం



**న్యూ డిల్లి ఫిబ్రవరి 14 (నగర నిజం న్యూస్):** శీతాకాల ఒలింపిక్స్-2026లో కండోమ్స్ కొరత ఏర్పడింది. 2900 మంది అథ్లెట్స్ కోసం 10వేల ప్యాకెట్లను సిద్ధం చేయగా 3 రోజుల్లోనే షెల్పులు ఖాళీ అయ్యాయి. ఈ ఊహించని పరిణామంతో, విమర్శలు రాకుండా వెంటనే స్టాక్ తెప్పిస్తున్నట్లు ఇటలీ అధికారులు వెల్లడించారు. ఆరోగ్యకర లైఫ్‌ను ప్రోత్సహించేలా ఒలింపిక్స్లో చాలా ఏళ్లుగా గర్భనిరోధకాలు అందిస్తున్నారు. కరోనా సమయంలో మాత్రం వీటికి బ్రేక్ పడింది.

### కార్మిక,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు రద్దుయ్యే వరకు ఉద్యమాలు ఆగవు

- సీపీఐ (ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి బుద్ద సత్యనారాయణ పిలుపు




**సూర్యాపేట ఫిబ్రవరి 14 (నగర నిజం న్యూస్)** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నది , ఆ విధానాలను వెన్నకి తీసుకుని వరకు తమ పోరాటం ఆగదని , సీపీఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కమిటీ అధికార ప్రతినిధి బుద్ద సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు,మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రాష్ట్ర లో అమలు చెయ్యబొమశీ టూ అసెంబ్లీ లో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు , రాష్ట్రశీ లొ సమ్మె అంచనాలకు మించి జరిగిందన్నారు , మున్సిపల్ ఎన్నికలు ఉన్నపటికీ కేంద్ర ప్రభుత్వ విధానాల పట్ల లక్ష లాదిమంది కార్మికులు, శ్రామికులు తమ అసంతృప్తి నీ, ఆగ్రహం వెలిబుచ్చారు సమ్మె ను జయప్రదం చేసినా అన్ని సంఘాలకు అభినందలు తెలిపారు, అమెరికా తో మిత్రత్వం పేరుతో మోదీ భారత దేశాన్ని విధ్వంసం వైపు నడిపిస్తూ, లొంగుబాటు వైఖరిని ప్రదర్శిస్తున్నారని మండి పడ్డారు రాబోయే రోజుల్లో ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలన్నారు.

# జిల్లా వాసుకి డాక్టరేట్ పురస్కారం





- గ్లోబల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న ఫాతిమా పటేల్
- ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న ఫాతిమా
- ఆనందం వ్యక్తం చేస్తున్న జిల్లా ఉపాధ్యాయులు
- ఫాతిమా పటేల్ కు జిల్లా ప్రజల అభినందన వెల్లువ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 నగర నిజం :** జిల్లా వాసికి డాక్టర్ పురస్కారం లభించింది. గ్లోబల్ యూనివర్సిటీ చెన్నై నుంచి డాక్టరేట్ పురస్కారం అందుకున్న ఫాతిమా పటేల్. శనివారం నాడు చెన్నైలో గ్లోబల్ యూనివర్సిటీ, చెన్నై వారు నిర్వహించిన కార్యక్రమములో వికారాబాద్ జిల్లా ఉపాధ్యాయురాలు ఫాతిమా పటేల్ కి డాక్టరేట్ పురస్కారం ప్రధానం చేయడం జరిగింది. డాక్టర్ ఫాతిమా పటేల్ పదవ తరగతి వరకు మేరి - ఏ - నాట్స్ వికారాబాద్ లో, ఇంటర్ విద్యాభ్యాసం ప్రముఖ కళాశాల శ్రీ అనంత పద్మనాభ కళాశాల, వికారాబాద్ లో, ఉన్నత విద్యాభ్యాసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ, హైదారాబాద్ లో, పాలిటెక్నిక్ విద్యాభ్యాసం వికారాబాద్ (కాలేజీ మొదటి ర్యాంక్ ల), పండిత శిక్షణ సిద్దిపేట లో, మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ విద్యాభ్యాసం కాకతీయ యూనివర్సిటి లో పూర్తి చేశారు. డాక్టర్ ఫాతిమా పటేల్ గత 15 సంవత్సరాల నుండి జాతీయ భాష అయిన హిందీ అధ్యాపకురాలిగా పనిచేయడం జరుగుతుంది. అదేవిధంగా ఆమె పనిచేసిన ప్రతిచోట వంద శాతం రిజల్ట్స్ సాధించడం గొప్ప విషయం. 2009 లో జెడ్ పి హెచ్ ఎస్ నాగసముందర్ పాఠశాలలో ఉద్యోగ జీవితంలో చేరి ఆ తరువాత 2012-2024 వరకు జెడ్ పి హెచ్ ఎస్ కొత్తగడిలో పని చేసి మండల స్థాయిలో ఉత్తమ అధ్యాపకురాలి పురస్కారానికి ఎంపిక అయ్యారు. ఆ తరువాత పద్దోన్నతిలో భాగంగ జెడ్ పి హెచ్ ఎస్ కోటపల్లి పాఠశాలలో 2024 నుండి ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నప్పుడే మరొక్కసారి మండల ఉత్తమ అధ్యాపకురాలి గా ఎన్నిక కావడం జరిగింది. అదేవిధంగా అదే విద్యా సంవత్సరం జిల్లా ఉత్తమ అధ్యాపకురాలి పురస్కారానికి కూడా ఎన్నిక కావడం పని పట్ల ఆమె నిబద్ధతకు నిర్వచనం. ఉన్నత విద్యావంతుడైన భర్త డాక్టర్.ఫారూఖ్ పటేల్ ఆజాద్ సహకారముతో ఆమె రాసిన బాలల సాహిత్యము మరియు హిందీ సాహిత్యం పై వివిధ రకాల వ్యాసాలను దృష్టిలో పెట్టుకొని గ్లోబల్ యూనివర్సిటీ, చెన్నై వారు అరుదైన డాక్టరేట్ పురస్కారాన్ని ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతదేశం లోని వివిధ రాష్ట్రాల ప్రతినిధులు మరియు విదేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు కూడా పాల్గొనడం జరిగింది.






# మహనీయులకు గౌరవం ఎక్కడ

- బ్యానర్లు కట్టకోవడానికేనా సర్కిల్ లో ఉన్న విగ్రహాలు
- వెంటనే కట్టిన బ్యానర్లను తొలగించాలంటూ పలు సంఘాలు డిమాండ్





**మహేశ్వరం ఫిబ్రవరి 14, (నగరనిజం) :** మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న సర్కిల్ వద్ద మహనీయుల విగ్రహాలకు బ్యానర్లు కట్టడం కొందరికి అలవాటుగా మారింది, ప్రజలు గౌరవంతో చూసే మహనీయుల విగ్రహాలపై రాజకీయ, వాణిజ్య ప్రకటనల బ్యానర్లను కట్టడం ద్వారా వారి విలువలకు భంగం కలిగిస్తున్నారని పలు సంఘాల నాయకులతో పాటు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా ప్రధాన కూడళ్లలో ఉన్న విగ్రహాలపై అనుమతి లేకుండా ఫ్లెక్సీలు కట్టడం సాధారణంగా మారిందని వారు విమర్శిస్తున్నారు. దీనిపై పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. "మహనీయుల ఆలోచనలు, సిద్ధాంతాలు యువతకు ఆదర్శంగా నిలవాలి. కానీ విగ్రహాలపై బ్యానర్లు కట్టి అవమానించడం బాధాకరం.మరి ముఖ్యంగా పోలీస్ స్టేషన్ కు సమీపంలోనే మహనీయుల విగ్రహాలు ఉండడం పార్టీల నేతల బ్యానర్లు కడుతుండడం విమర్శలకు దారి తీస్తుంది పోలీస్ స్టేషన్ కు సమీపంలో ఉన్నా మహనీయుల విగ్రహాల పరిస్థితి ఇలా ఉంటే మరి గ్రామాలలో ఉన్న మహనీయుల విగ్రహాల పరిస్థితి ఏంటి అంటూ పలువురు. ప్రసిస్తున్నారు.ఇకనైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలు సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, విగ్రహాల వద్ద అనుమతి లేకుండా బ్యానర్లు కట్టేవారిపై జరిమానాలు విధించాలని డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మహనీయుల విగ్రహాలకు కట్టిన బ్యానర్లను తొలగించి మహనీయుల గౌరవాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## తుర్కయంజాల్ ప్రాంతాన్ని ఓల్డ్ సిటీతో కలుపొద్దు


- శంషాబాద్, రాజేంద్రనగర్ జోన్ లతో కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- తుర్కయాంజాల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 ( నగరనిజం ) :** తుర్కయంజాల్ ప్రాంతాన్ని ఓల్డ్ సిటీతో కలుపొద్దని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. పట్టణ పరిసర ప్రాంతాలైన శంషాబాద్, రాజేంద్రనగర్ జోన్ లతో కలిపి ఒక కొత్త కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. శనివారం ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని రాగన్నగూడ బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు... 150 డివిజన్లతో చేసిన కొత్త జీహెచ్ఎంసీలో హిందువులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సిటీలో ముస్లిం ప్రాంతంలో ఉన్న డివిజన్లు కేవలం 15 నుంచి 20 వేల ఓట్లకు ఒక డివిజన్ ఉంటే పట్టణ ప్రాంతాల్లో అత్యధికంగా ఉన్నా హిందూ ప్రాంతాల్లో 50 నుంచి 70 వేలకు డివిజన్లు చేయడం ఏదైతే ఉందో అది హిందువుల ప్రాతినిధ్యం తగ్గించడానికేనని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఓవైసీతో కలిసి కుట్రలు పందుతున్నారని విమర్శించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఓల్డ్ సిటీతో కలపడం ఏదైతే ఉందో దాన్ని ఈ ప్రాంత ప్రజలంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఆర్థికంగా ఆదాయం గలిగిన ప్రాంతాలను తీసుకుపోయి ఓవైసీకి తాకట్టు పెట్టడం సరైంది కాదన్నారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెంటనే స్పందించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పరిసర ప్రాంతాలైన తుర్కయంజాల్, బడంగ్పేట్, మీర్పేట్, తుక్కుగూడ, శంషాబాద్ ప్రాంతాలతో కలిపి కొత్త కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు బచ్చిగల్ల రమేష్, నాయకులు కొండ్రు పురుషోత్తం, కరాడి అనిల్ కుమార్, కొలన్ రవీందర్ రెడ్డి, సురేష్, ధార వెంకటేష్, నాగరాజు, దాసు, సురేష్ సాగర్, జ్ఞానేశ్వర్ చారి, మధన్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాయపల్లి విద్యాభివృద్ధికి ముందుకు కదిలిన ఉపాధ్యాయులు

- పుట్టిపెరిగిన గ్రామ విద్యార్థులతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు
- విద్యార్థులకు విద్యా ఉద్యోగ పోటీ పరీక్షలపై అవగాహన కల్పించిన ఉపాధ్యాయులు



**ఫిబ్రవరి 14,(నగరనిజం ప్రతినిధి)** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్రం మండలం వెంకటాయపల్లి గ్రామంలోని స్థానిక పాఠశాలలో శనివారం రోజు విద్యార్థులకు విద్యా ఉద్యోగులపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలోని పుట్టి పెరిగి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ టెన్త్ ఇంటర్ డిగ్రీ తర్వాత ఏలాంటి కోర్సులలో చేరాలి అనే దానిపై అవగాహన కల్పించారు .ప్రభుత్వ ఉద్యోగాలకు ఎలా చదవాలి అనే దానిపై కూడా విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ప్రస్తుత విద్య వ్యవస్థలో ఇంగ్లీష్ చాలా కీలకం కావున గ్రామ పెద్దల సహకారంతో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు .గ్రామానికి సంబంధించిన విద్యార్థులు పదవ తరగతిలో ఎక్కువ మార్కులు తెచ్చుకున్న వారికి మొదటి బహుమతిగా 5000 రూపాయలు రెండో బహుమతిగా 3000 రూపాయలు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు.గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.కొన్ని అనివార్య కారణాల వల్ల మరి కొంతమంది ఉపాధ్యాయులు రాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ,నాగేశ్వరయ్య, మంగలి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు,ఉప సర్పంచ్ మోహన్,బంగారి మల్లేష్ మరియు గ్రామ పెద్దలు,విద్యావంతులు,యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నగరనిజం

15 ఆదివారం, ఫిబ్రవరి 2026

# అఖండ దీపారాధన నుంచి రథోత్సవం వరకు వైభవంగా బ్రహ్మోత్సవాలు





- **మహాశివరాత్రి వేడుకలకు సర్వసన్నద్ధమైన బీరంగుట్ట శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం**
- **అఖండ దీపారాధన నుంచి రథోత్సవం వరకు వైభవంగా బ్రహ్మోత్సవాలు**

**నగర నిజం ఫిబ్రవరి 14** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగుట్ట శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, ఈవో శశిధర్ గుప్తా, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, క్యూలైన్లు తదితర సదుపాయాలు కల్పించారు. ఓంకార స్వరూపుడైన పరమేశ్వరుడు భక్తసులభుడు, భక్తుల పాలిట కల్పవృక్షమని పురాణాలు పేర్కొంటాయి. సాకార, నిరాకార స్వరూపాలలో సాక్షాత్కరించే శివుడు నిర్గుణ నిరాకారోపాసన ద్వారా జ్ఞానమోక్షాలను ప్రసాదిస్తాడని విశ్వాసం. భక్తుల శ్రేయస్సు కోసం బీరంగూడ గుట్టపై మల్లికార్జునుడిగా వెలసిన ఈ క్షేత్రం శివభక్తులకు మహా పుణ్యస్థలంగా ప్రసిద్ధి చెందింది. ఈ దేవాలయం ఆరవ శతాబ్దానికి చెందినదిగా స్థానికంగా వినికిడి. బాదామి చాళుక్యులు, రాష్ట్రకూటులు, కళ్యాణి చాళుక్యులు, కాకతీయుల కాలంలో ఈ క్షేత్రం గొప్ప పుణ్యక్షేత్రంగా వెలుగొందినట్లు చారిత్రక ఆధారాలు సూచిస్తున్నాయి. భృగు మహర్షి ఈ ప్రదేశంలో తపస్సు చేసినట్లు ప్రచారం ఉంది. బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు 14వ తేదీ (ద్వాదశి, శనివారం): ఉదయం 6 గంటలకు అఖండ దీపారాధన, గణపతి పూజ, స్వస్తి పుణ్యహవాచనం, గోపూజ, ఆలయ ప్రదక్షిణ. ఉదయం 8 గంటలకు ధ్వజారోహణ, నవగ్రహారాధన, అంకురారోపణ, నాంది సమారాధన. ఉదయం 10 గంటలకు మహన్యాస పూర్వక ఏకవారాభిషేకం, అమ్మవారికి సహస్ర కుంకుమార్చన. సాయంత్రం 6 గంటలకు బిల్వార్చన, హారతి, మంత్రపుష్పం. 15వ తేదీ (త్రయోదశిమహాశివరాత్రి): ఉదయం 2 గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ధర్మదర్శనం, ప్రత్యేక అభిషేకాలు, రాత్రి 11:45 గంటలకు అగ్ని గుండాలు, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో ఏకవార రుద్రాభిషేకం. 16వ తేదీ (చతుర్ధశి, సోమవారం): ఉదయం నిత్యపూజ, రుద్రాభిషేకం, లలితా సహస్రనామ పారాయణం. శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవం. సాయంత్రం 6 గంటలకు రథోత్సవం. 17వ తేదీ (అమావాస్య, మంగళవారం): ఉదయం రుద్రాభిషేకం, వసంతోత్సవం, సాయంత్రం భస్మాలంకరణ, బిల్వార్చన, పల్లకి సేవ. 18వతేదీ: పంచామృతాభిషేకం, పూర్ణాహుతి హోమం. సాయంత్రం పవళింపు సేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ సందర్భంగా స్వామివారికి, అమ్మవారికి విశేష అలంకారాలు, ప్రత్యేక పూజలు నిర్వహించబడనున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆలయ ప్రధానార్చకులు ప్రహ్లాద్ పంతులు, ఆలయ ఈవో శశిధర్ గుప్తా, చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.



ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్



## గులాబీ గూటికి ఇద్దరు స్వతంత్ర కౌన్సిలర్లు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జీఎంఆర్





**నగర నిజం ఫిబ్రవరి 14** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో స్వతంత్ర అభ్యర్థులుగా విజయ సాధించిన ఇద్దరు కౌన్సిలర్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ ఎల్లకొండ రాహుల్ రెడ్డి, ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు కౌన్సిలర్ సార లావణ్యలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో.. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఆకర్షితులై బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజల ఆశీర్వాదం.. కార్యకర్తల కృషితో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**మహేశ్వరం ఫిబ్రవరి 14, (నగరనిజం)** : మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతి చెందాడు. మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ప్రకారం హైదరాబాద్ శ్రీశైలం రహదారి బి టి ఆర్ మ్యాక్ సమీపంలో ఓ గుర్తు తెలియని ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురైనట్లు సమాచారం అందడంతో వెంటనే మహేశ్వరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొన్నారు. 108 సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వచ్చి చూసేసరికి వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి వయసు 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల మధ్య ఉంటుందని మృతుడి ఒంటిపై బ్లూ కలర్ టీ షర్టు ఉందని సుమారు ఐదు అడుగులు ఉంటాడని తెలిపారు. మృతుడి వివరాలు ఎవరికైనా తెలిస్తే మహేశ్వరం పోలీసులను సంప్రదించాలన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# రోడ్లను ఆక్రమిస్తూ భవన నిర్మాణం

- **అధికారుల తీరు పట్ల స్థానికుల ఆగ్రహం**
- **అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు**
- **తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**



**నగర నిజం న్యూస్ జవహార్ నగర్ :** మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను ఆక్రమిస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తున్న అక్రమ భవన నిర్మాణాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటి, మల్కాజ్గిరి జోనల్ కీసర జిహెచ్ఎంసి సర్కిల్ జవహర్ నగర్ ప్రాంతంలో గల సుక్కమ బస్తి నల్ల పోచమ్మ దేవాలయం వద్ద ప్రధాన రహదారిని ఆక్రమిస్తూ యదేచ్ఛగా నిర్మిస్తున్న భవన నిర్మాణం పై మున్సిపల్ అధికార యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, గతంలో జవహర్ నగర్ గ్రామపంచాయతీ హయాంలో గ్రామపంచాయతీ నిబంధన ప్రకారం నిర్మించుకున్న అదే నివాస నిర్మాణాన్ని నేడు జవహర్ నగర్ జిహెచ్ఎంసి ప్రాంతంగా అభివృద్ధి చెందిన ఈ సమయంలో పురాతన నిర్మాణాన్ని ఇరువైపులా మూడు అడుగుల రోడ్డు స్థలాన్ని ఆక్రమిస్తూ అక్రమ మార్గంలో నిర్మిస్తున్న ఈ భవన నిర్మాణం వ్యవహారం నేడు చర్చనీయాంశంగా మారింది, ఇలాంటి భవన నిర్మాణాల వద్ద మున్సిపల్ అధికార యంత్రాంగం దొడ్డిదారిన దోపిడీకి పాల్పడుతూ అక్రమ మార్గంలో పెద్ద ఎత్తున ముట్ట చెప్పే ముడుపులకు ముచ్చటపడుతూ మున్సిపల్ నిబంధనలను తుంగలో తొక్కుతూ విధి నిర్వహణలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారా

**అనే ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి**

**అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారా...?**

అధికారులు ఎలాంటి అక్రమ సంపాదనకు ఆసక్తి చెప్పకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన ఎడల ఈ రోడ్డును ఆక్రమిస్తూ నిర్మిస్తున్న భవన నిర్మాణం పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఎలా నిర్మాణం పనులు కొనసాగించబడుతున్నాయి అనే ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి, అధికారులు ముడుపులకు ముచ్చట పడుతూ మున్సిపల్ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు అనడానికి ఇరువైపుల రోడ్డును ఆక్రమించి నిర్మించబడుతున్న ఈ అక్రమ భవన నిర్మాణం నిలువెత్తు నిదర్శనం కాదా...? అని మండిపడుతున్నారు మున్సిపల్ చట్టం ప్రకారం సెట్ బ్యాక్ నిబంధనలు పాటించకపోవడమే కాకుండా భవన నిర్మాణానికి ఇరువైపులా రోడ్లను సైతం ఆక్రమిస్తూ నిర్మిస్తున్న ఈ భవన నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకొని మున్సిపల్ నిబంధనల ప్రకారం నిర్మాణం పనులు జరిగేలా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు లేనియెడల ఈ భవన నిర్మాణం వ్యవహారం పట్ల అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని సంబంధిత శాఖ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని హెచ్చరిస్తున్నారు



# పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల దరఖాస్తులు ప్రారంభం

## నర్సింహులగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఉపాధ్యాయులు



**నాంపల్లి, ఫిబ్రవరి 14,నగర నిజం :** నాంపల్లి మండలం పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశానికి 100 సీట్లు, ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 2026- 27 విద్యా సంవత్సరం ప్రవేశాల దరఖాస్తులు ప్రారంభం అయినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఫిబ్రవరి 14న మండలంలోని నర్సింహులగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఆంజనేయులు మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల అవశ్యకతను గురించి వివరించి చెప్పారు. పాఠశాలలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు యోగా,సంగీతం, డ్రాయింగ్, హెల్త్ కేర్ మోటివేషన్ తరగతులు తదితర అంశాలను గురించి గ్రామ సర్పంచ్, యువకులు, పెద్దలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన తెలియచేశారు. ఉపాధ్యాయ బృందంతో కలిసి ప్రతి ఇంటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ పాఠశాలలో జరుగుతున్న డిజిటల్ విద్యా బోధన గురించి వివరించారు. ప్రైవేట్ పాఠశాలలో లక్షలు పెట్టీ చదివించడం కంటే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పేద కుటుంబాలు అప్పుల పాలు కాకుండా ఉండాలని ఆయన సూచించారు. ఆన్ లైన్ ద్వారా ఆరవ తరగతి ప్రవేశాలతో పాటు ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఖాళీ సీట్ల కోసం చివరి తేది ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఏప్రిల్ 19 న పెద్దాపురం మోడల్ స్కూల్ లో ఆరవ తరగతిలో ప్రవేశాల కోసం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ,ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పరీక్ష జరగనుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులు,రవి, లింగస్వామి గౌడ్, సురేష్ పాల్గొన్నారు.



# విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి
- ఘనంగా ద మాస్టర్ మైండ్స్ స్కూల్ 2వ వార్షికోత్సవం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 ( నగరనిజం ) : విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని మన్నెగుడ జేఎంఆర్ గార్డెన్ లో ద మాస్టర్ మైండ్స్ స్కూల్ 2వ వార్షికోత్సవం శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు... విద్యార్థుల విద్యార్థులు ఇష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని తగిన కృషి, పట్టుదలతో మంచి స్థాయికి వెళ్లాలని కొనియాడారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కోరారు. ప్రణాళిక బద్దంగా చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు సులువుగా ఉంటుందన్నారు. మంచిగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు, ప్రఖ్యాతలు తేవాలని సూచించారు. విద్యార్థులు లక్ష సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమయాన్ని వృథాగా చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులను అన్ని రంగాల్లోనూ రాణించేలా ప్రోత్సహిస్తున్న మాస్టర్ మైండ్స్ స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్స్ చైర్మన్ డాక్టర్ రాజు సంఘాని, డైరెక్టర్ శ్రీధర్ చౌదరి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ, లావణ్య, బొంగులూరు స్కూల్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ విజయారెడ్డి, జోనల్ మేనేజర్ మోహన్, తమ్మలోనిగూడ సర్పంచ్ రాంరెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




## సత్యంకోసం కలం సమాజంకోసం ప్రెస్ క్లబ్

- ఘనంగా భక్త రామదాసు ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి హాజరైన భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,





ఖమ్మం: (నగర నిజం బ్యూరో) ఫిబ్రవరి 14:నేలకొండపల్లి : ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా నిలిచే మీడియా రంగంలో నూతన అధ్యాయానికి పునాదిపడింది. నేలకొండపల్లి పట్టణంలో శనివారం ఘనంగా ఏర్పాటు చేసిన భక్త రామదాసు ప్రెస్ క్లబ్ ఆవిర్భావ వేడుకలు పాత్రికేయ లోకానికి కొత్త ఉత్సాహాన్ని నింపాయి. కలం శక్తిని సమాజ శక్తిగా మలిచే వేదికగా ఈ భక్త రామదాసు ప్రెస్ క్లబ్ రూపుదిద్దుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతరాములు, నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, స్థానిక తహసీల్దార్ వెంకటేశ్వర్లు హాజరై ప్రెస్ క్లబ్ ను ఘనంగా ఆవిర్భవించారు.

### ప్రెస్ క్లబ్ ప్రజా సమస్యలకు ప్రతిధ్వని కావాలి: బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై భక్తరామదాసు ప్రెస్ క్లబ్ ను ఆవిష్కరించవల్సియుండగా.. బిజీ షెడ్యూల్ చేత వారి ప్రతినిధిగా మీ అందరి అభీష్టం మేరకు నన్ను హాజరవ్వాలని ఆదేశించారని తెలియజేశారు.
ఈ ప్రారంభోత్సవాన్ని ఉద్దేశించి బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... "ప్రెస్ క్లబ్ అనేది కేవలం భవనం కాదుడ అది ఆలోచనల ఆవాసమని, ప్రజా సమస్యలకు ప్రతిధ్వని" అని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ ఆవిర్భావంతో స్థానిక సమస్యలు మరింత స్పష్టంగా వెలుగులోకి వస్తాయని, ప్రజా ప్రతినిధులు అధికారులు బాధ్యతగా స్పందించే వాతావరణం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### సత్యం కోసం కలం పని చేయాలి: తహసీల్దార్ వెంకటేశ్వర్లు

పాత్రికేయులకు కచ్చితమైన మార్గనిర్దేశంతో పాటు నైతిక విలువలతో కూడిన జర్నలిజాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సత్యం కోసం కలండ సమాజం కోసం ప్రెస్ క్లబ్ అనే నినాదంతో ప్రారంభమైన ఈ వేదిక, భవిష్యత్తులో ప్రజాస్వామ్య రక్షణకు కీలకంగా మారాలని ఆకాంక్షించారు.
వెన్నెపూసల సీతరాములు మాట్లాడుతూ. ప్రెస్ క్లబ్ ఆవిర్భావం కేవలం ఒక సంఘటన కాదుడ అది జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీక, ప్రజా ప్రయోజనాల కోసం పోరాటానికి నూతన అధ్యాయమని నైతిక విలువలతో కూడిన జర్నలిజం అభివృద్ధికి ఈ క్లబ్ కృషి చేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ మద్దినేని మహేష్, కొత్త కొత్తూరు ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, బిజెపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మధు, ఫారెస్ట్ ఆఫీసర్ డానియేలు, అపర మేధావి గుగ్గిళ్ల దివ్యమూర్తి, కాంగ్రెస్ యువజన నాయకులు కొమ్మ్మారి నరేష్, దోసపాటి రామదాసు, పసుపులేటి ఉపేందర్, మాల మహానాడు నాయకులు బట్టపోతుల ప్రకాశం, ఉత్తమ సామాజిక అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, రాజకీయ పుర ప్రముఖులు, కుల సంఘనాయకులు, మేధావులు,పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ ఆర్టీఐ మరియు మానవ హక్కుల సంఘం విజ్ఞప్తి




కుత్బుల్లాపూర్, 14 ఫిబ్రవరి (నగర నిజం ప్రతినిధి): రాష్ట్రం లోని ఇంటర్మీడియట్ విద్యార్థులపై పెరుగుతున్న ఒత్తిడి, మానసిక భారాన్ని తగ్గించడానికి తెలంగాణ ఆర్టీఐ మరియు మానవ హక్కుల కార్యకర్తల సంఘం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరింది. విద్యార్థుల శ్రేయస్సు, భద్రతను కాపాడటమే కాకుండా, సురక్షితమైన విద్యా వాతావరణం ఏర్పరచడమే తమ లక్ష్యమని సంఘం ప్రతినిధులు తెలిపారు.సంఘం విడుదల చేసిన విజ్ఞప్తి పత్రంలో, విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని కళాశాలల్లో "ఒత్తిడి లేని నిర్వహణ మండళ్లు" ఏర్పాటు చేయడం తప్పనిసరి చేయాలని సూచించారు. వీటి ద్వారా విద్యార్థుల కోసం సలహా కార్యక్రమాలు మరియు తల్లిదండ్రుల మార్గదర్శక సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులందరికీ ఉచిత బస్సు సేవలు అందించాలనీ, విద్యార్థి గుర్తింపు కార్డు ఆధారంగా రవాణా సౌకర్యం కల్పించాలి అని డిమాండ్ చేశారు. దీని వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు కూడా సులభంగా కళాశాలలు చేరుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ట్రాఫిక్ సమస్యల నివారణలో భాగంగా కళాశాల ఆవరణలో ప్రైవేట్ వాహనాల ప్రవేశంపై నిషేధం, పార్కింగ్ నిషేధం, హార్న్ నిషేధ ప్రాంతాల గుర్తింపు, అలాగే వాహన రహిత ప్రాంతాల ఏర్పాటు తప్పనిసరి చేయాలని విజ్ఞప్తి చేశారు. సంఘం ప్రతినిధులు తమ ప్రకటనలో, "విద్యార్థుల మానసిక ఒత్తిడి తగ్గి, సురక్షితమైన, ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం ఏర్పడేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి. ప్రతి విద్యార్థి శ్రేయస్సు, భద్రత రాష్ట్రానికి ప్రాధాన్యత కావాలి" అని పేర్కొన్నారు.

## పటాన్‌చెరులో గులాబీ జోష్

- గులాబీ గూటికి మహిపాల్ మళ్లీ
- పటాన్‌చెరులో రాజకీయ సమీకరణాల మార్పు
- స్వతంత్రులకు కండువాడ
- మున్సిపల్ ఫలితాలతో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్



నగర నిజం ఫిబ్రవరి 14 సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కుతోంది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మళ్లీ గులాబీ రాజకీయాల్లో చురుకుగా కదులుతుండటం నియోజకవర్గంలో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఇటీవల మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం స్వతంత్ర అభ్యర్థులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం ద్వారా ఆయన స్పష్టమైన రాజకీయ సంకేతాలు ఇచ్చినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.గతంలో గులాబీ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందిన మహిపాల్ రెడ్డి రాజకీయ ప్రయాణం ఇటీవలి కాలంలో పలు మలుపులు తిరిగింది. ఒక దశలో కాంగ్రెస్ కండువా కప్పుకోవడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారి తీసిన ఆయనపై పార్టీ ఫిరాయింపుల వివాదం నెలకొంది. ఈ అంశంపై తెలంగాణ రాష్ట్ర సమితి అధినేతలు న్యాయపరమైన చర్యలు తీసుకోవడంతో రాజకీయ ఉద్రిక్తత పెరిగింది. తాను టీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని మహిపాల్ రెడ్డి వాదించినప్పటికీ, స్పీకర్ తుది నిర్ణయం తర్వాత ఆయన టీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నట్లు స్పష్టత వచ్చింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలు ఈ పరిణామాలకు కొత్త దిశనిచ్చాయి. ఎన్నికల సమయంలో అభ్యర్థుల తరఫున మహిపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు స్వయంగా ప్రచార బరిలోకి దిగడం స్థానికంగా విశేష చర్చకు దారి తీసింది. ఇంటింటి ప్రచారం, సమావేశాలు, కార్యకర్తలతో ప్రత్యక్ష సమన్వయం ద్వారా కుటుంబం మొత్తం రంగంలోకి దిగిన తీరు గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఫలితంగా పలు మున్సిపాలిటీల్లో గులాబీ వర్గాలకు అనుకూల వాతావరణం నెలకొన్నట్లు పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. మున్సిపల్ ఫలితాల తర్వాత స్వతంత్రుల చేరికలు పటాన్‌చెరులో గులాబీ బలం పెరుగుతున్న సంకేతాలను ఇస్తున్నాయి. విజయం సాధించిన పలువురు స్వతంత్ర అభ్యర్థులను మహిపాల్ రెడ్డి స్వయంగా కలుసుకుని గులాబీ కండువాలు కప్పడం ద్వారా స్థానిక రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చారు. ఈ పరిణామంతో గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కార్యకర్తలు మళ్లీ చురుకుగా కదులుతూ పార్టీ పునరుద్ధరణకు నాంది పలుకుతున్నట్లు కనిపిస్తోంది. పటాన్‌చెరులో మారుతున్న రాజకీయ సమీకరణాలు రాబోయే ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. స్థానికంగా గులాబీ శ్రేణులు మళ్లీ ఒకే తాటిపైకి రావడం, నాయకత్వం చురుకుదనం పెరగడం వంటి పరిణామాలు పార్టీకి బలం చేకూర్చే అంశాలుగా చెబుతున్నారు. కార్యకర్తలు భారీ స్వాగత కార్యక్రమాలకు సిద్ధమవుతుండగా, నియోజకవర్గంలో గులాబీ వైభవం మళ్లీ పెరుగుతోందన్న భావన స్పష్టంగా కనిపిస్తోంది. మొత్తానికి మహిపాల్ రెడ్డి చుట్టూ తిరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలు పటాన్‌చెరులో కొత్త చర్చలకు తెరలేపాయి. మున్సిపల్ ఎన్నికలతో మొదలైన ఈ ఊపు భవిష్యత్ రాజకీయాల్లో మరింత ప్రభావం చూపే అవకాశముందన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. గులాబీ శ్రేణుల్లో కనిపిస్తున్న ఈ నూతన జోష్ పటాన్‌చెరు రాజకీయాలకు మరో మలుపు తిప్పే సూచనలు ఇస్తోంది.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లె గోపాల్ గౌడ్
- కొంగరకలాన్ డివిజన్ లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 ,( నగరనిజం ) : క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహద పడతాయని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లె గోపాల్ గౌడ్ అన్నారు. శనివారం జీహెచ్ఎంసీ శంషాబాద్ జోన్ ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని కొంగరకలాన్ డివిజన్ లో శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నాయక్ టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లె గోపాల్ గౌడ్ మాట్లాడుతూ... యువత కృషి పట్టుదలతో కష్టపడి క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు లభిస్తుందని అన్నారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదని, ఆరోగ్యకరమైన జీవితానికి, విజయవంతమైన భవిష్యత్తుకు పునాది వేస్తాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుతోపాటు అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు. క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి వంటివి సాధించవచ్చని, ఇవి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి దోహదపడతాయని అన్నారు. చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని అన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలన్నారు. యువతకు తన పూర్తిసహకరం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వనం శ్రీనివాస్, నీళ్ల హరిదాసు గౌడ్, కోలా నాగేష్, నర్శగల్ల ప్రవీణ్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE